ఎమ్మెల్యే కోవ లక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఎంహెచ్‌వో తుకారాం భట్

ఎమ్మెల్యేను కలిసిన డీఎంహెచ్‌వో

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 23 : ఇటీవల ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎమ్మెల్యే కోవ లక్ష్మిను డీఎంహెచ్‌వో తుకారాం భట్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో అందిస్తున్న వైద్య సేవలు, సమస్యలను ఎమ్మెల్యే డీఎంహెచ్‌వోను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బంది, వైద్యులు తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో మూడిళ్లు దగ్ధం

కెరమెరి: కాలిపోయిన ఇంటిని పరిశీలిస్తున్న ఎంపీపీ మోతీరాం, జడ్పీటీసీ దుర్వతాబాయి

కెరమెరి, డిసెంబర్ 23 : మండలంలోని ఖైరి గ్రామంలో శనివారం జరిగిన విద్యుదాఘాతంతో మూడిళ్లు పూర్తిగా కాలిపోయి బూడిదపాలయ్యాయి. మధ్యాహ్నం సుమారు 2 గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయి. ఇంట్లో పత్తి పంట నిల్వ ఉండడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. వెంటనే అగ్రిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు వచ్చేలోపు మోహర్లే చంద్రయ్య, మోహర్లే గిర్మాజీ, వాడాయి కమలాబాయికి చెందిన మూడిండ్లు కాలిపోయాయి. ఇంట్లో ఉన్న పత్తి పంటతో పాటు నగదు, ఆహారధాన్యాలు, సామగ్రి, కట్టుబట్టలు మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్వతాబాయి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు కుమ్రం నాణేశ్వర్ ఖైరి గ్రామానికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. సర్వం కోల్పోయి నిస్సాహాయ స్థితుల్లో ఉన్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

విద్యార్థులకు షూలు అందజేత

దహెగాం,డిసెంబర్23: మండలంలోని బీబ్రా ప్రథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్ఆర్ఐ బృందం ఆధ్వర్యంలో షూలను అందజేశారు. రెండ పాఠశాలలకు చెందిన 160 మంది విద్యార్థులకు షూలు, టైలు, బెల్ట్స్‌ను సర్పంచ్ బండ కృష్ణమూర్తి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ దిగువ జ్యోతి, ప్రధానోపాధ్యాయుడు ఖుర్షీద్‌బేగం,జయంధర్,తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో పనులు వేగవంతం చేయాలి

వాంకిడి,డిసెంబర్ 23: మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోని నర్సరీల్లో పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో శివకుమార్ సూచించారు. శనివారం మండలంలోని నవేగూడ,బంబార, సోనాపూర్ గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన నర్సరీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సరీల్లో కవర్లలో మట్టి మాత్రమే నింపారని,త్వరగా విత్తనాలు తెప్పించాలన్నారు.సకాలంలో విత్తనాలు నాటితేనే హరితహారానికి మొక్కలు అందుబాటులో ఉంటాయని పంచాయతీ కార్యదర్శులకు, నర్సరీ నిర్వాహకులకు సూచించారు.

రైతుబంధు కోసం అన్నదాతల నిరీక్షణ

వాంకిడి/జైనూర్,డిసెంబర్ 23: రైతుబంధు సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.ప్రతి సీజన్‌లో రైతులకు పెట్టుబడి సాయం అందుతుండేది. ప్రభుత్వం ఈ నెల13 నుంచి రైతుబంధు నగదును జమ చేస్తున్నారు. ఎకరాలోపు ఉన్న రైతులకు మాత్రమే ప్రస్తుతం డబ్బులు ఖాతాలో జమవుతుండడంతో మిగతా కర్షకులు సాయం కోసం నిరీక్షిస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యాసంగిలో ఎకరాకు రూ.5 వేలు వేస్తున్నట్లు ప్రకటించింది. మండల వ్యాప్తంగా సుమారు రూ.18కోట్ల 67లక్షలు ప్రతి సీజన్‌లో పెట్టుబడి సాయం అందుతుంది. రైతులు రైతుబంధు నగదు ఎప్పుడూ జమ అవుతుందా.. అని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. త్వరలోనే రైతులందరికీ పెట్టుబడి సాయం వారి ఖాతాలో జమవుతుందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

తిర్యాణి, డిసెంబర్ 23 : మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలపై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఈజీఎస్ ఏపీవో షాకిర్ ఉస్మానియ తెలిపారు. ఈ నెల 29 వరకు ఈ గ్రామసభలు కొనసాగుతాయని తెలిపారు. ఈ పనుల్లో ఏలాంటి అవకతవకలు జరిగినా, ఏలాంటి అభ్యంతరాలున్నా ఈ గ్రామసభల ద్వారా తెలియజేయలన్నారు. ఈ గ్రామసభల అనంతరం ఉన్నత అధికారుల ఆదేశాలతో సామాజిక తనిఖీ ప్రజావేదికను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దుప్పట్లు పంపిణీ

కెరమెరి: కొలాం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న అనక దేవేందర్ ఫౌండేషన్ సభ్యులు

కెరమెరి, డిసెంబర్ 23: అనక దేవేందర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మురికిలొంక, చిన్నుగూడ, దుబ్బగూడ కెస్లాగూడ గ్రామాల్లో దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రంగా పెరగడంతో సుమారు 100 పేద కుటుంబాలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా ల్లో నేటికి కొలాం కుటుంబాల ఆర్థిక పరిస్థితి, జీవన విధానంలో ఏ మాత్రం మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సిడాం రాజు, ఆత్రం తుకారాం, గోండ్వాన ఫౌండేషన్ సభ్యుడు కుర్సేంగా మారుతీ, సిడాం చందు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియాకు పూర్వవైభవం

- బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్
- గోలేటి శ్రీ భీమన్నక్రీడా మైదానంలో సింగరేణి ఆవిర్భావ వేడుకలు
- ఆకట్టుకున్న స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు

రెబ్బెన: గోలేటి జీఎం కార్యాలయంలో మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

రెబ్బెన, డిసెంబర్ 23: బెల్లంపల్లి ఏరియాలో వచ్చే ఏడాది కొత్త గనులు ఏర్పాటు అయితే పూర్వ వైభవం రానుందని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి శ్రీభీమన్న క్రీడామైదానంలో శనివారం 134వ సింగరేణి ఆవిర్భావ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఉదయం జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం రవిప్రసాద్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సింగరేణి పతాకం ఆవిష్కరించి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ భీమన్న క్రీడా మైదానంలో స్కౌట్ అండ్ గైడ్స్ జీఎంకు ఘన స్వాగతం పలికారు. సింగరేణి జెండా ఆవిష్కరించి వందనం చేసిన అనంతరం సింగరేణి తల్లి విగ్రహం ఆవిష్కరించి, ఏరియా ఉన్నత అధికారులు, యూనియన్ నాయకులు, సేవా సమితి సభ్యులతో కలిసి వివిధ రకాల స్టాల్స్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీవైసీఎంవో శౌరి, డీజీఎం(వర్క్‌షాప్) కృష్ణమూర్తి, సీనియర్ పీవో ప్రశాంత్‌తో పాటు ఏరియాలోని వివిధ శాఖల ఉన్నత అధికారులు, యూనియన్ నాయకులు, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

- **అంగరంగ వైభవంగా ఆవిర్భావ వేడుకలు**

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి శ్రీ భీమన్న క్రీడా మైదానంలో శనివారం రాత్రి సింగరేణి ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించా రు. బోనాలు, బతుకమ్మలు, కోలాటంతో స్టేజీ వరకు వచ్చిన అనంతరం ఏరియా జీఎం రవిప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. స్టేజీపై కేక్ కట్ చేసి ఉత్తమ కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్య క్రమానికి అతిథిగా హాజరైన సినీనటుడు నాజర్‌ను జీఎం రవిప్రసాద్ శాలువా కప్పి బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు నాజర్, బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్, ఎస్‌వోటుజీఎం మచ్చగిరి నరేందర్, సేవా ఉపాధ్యక్షురాలు నళినినరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో మండల శ్రీనివాస్, ప్రశాంత్ పలువురు ఉన్నారు.

రెబ్బెన: ఖైర్‌గూడ ఓసీపీ స్టాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

రెబ్బెన: గోలేటి శ్రీ భీమన్నక్రీడామైదానంలో నృత్యం చేస్తున్న యువతులు

రెబ్బెన: ఉత్తమ కార్మికుడిని సన్మానిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

ఘనంగా వైకుంఠ ఏకాదశి

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కౌటాల, డిసెంబర్ 23 : ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని శివాలయం, సాయిబాబా, తలోడి ఆం జనేయస్వామి ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయమే ఆలయానికి వెళ్లి, మొక్కులు తీర్చుకున్నారు. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ పూజారులు అంబేద శంకరయ్య, సంతోష్, చంద్రశేఖర్ శర్మలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆయా ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

- **సిర్పూర్(టీ)మండలంలో..**

సిర్పూర్(టీ), డిసెంబర్ 23 : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శనివారం మండలకేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శనివారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయంలో ఉత్తర ద్వారం నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి రోజున వేంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వారం దర్శనం చేస్తే కోరిన కోరికలు తీరుతాయనీ భక్తుల నమ్మకం. ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

- **బెజ్జూర్ మండలంలో..**

బెజ్జూర్, డిసెంబర్ 23 : మండలంలో శనివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ని రంగనాయక ఆలయంలో శ్రీమహా విష్ణువు యొక్క అతిపురాతన విగ్రహానికి భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

రెబ్బెన : పుంజుమేరగూడలో పీరీల బంగ్లా వద్ద మొక్కులు తీర్చుకుంటున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

- **మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి**

రెబ్బెన, డిసెంబర్ 23:మండలంలోని గంగాపూర్ శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారిగా ఆలయ దర్శనం కోసం వచ్చిన కోవలక్ష్మికి ఆలయ అర్చకులు గణేశ్‌శర్మ, ఈవో బాపిరెడ్డిలు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందించడంతో పాటు శాలువా కప్పి సన్మానించారు. పుంజుమేరగూడలోని పీరీల బంగ్లాకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కౌటాల: సదాశివపేట ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సిర్పూర్(టీ) : వేంకటేశ్వర స్వామి ఆలయంలో..

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

సిర్పూర్(యు): బాధితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

సిర్పూర్(యు),డిసెంబర్ 23: మండలంలోని చింతకర్ర గ్రామంలో ఈ నెల 16 న ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో పూరిగా ఇల్లు కాలిపోయిన కొట్నక జలపత్‌రావ్‌కు భారీ నష్టం జరిగింది. కాగా ఈ విషయం తెలుసుకొన్న మండలంలోని ఉపాధ్యాయుల సంఘ నాయకులు శనివారం ఘటనా స్థలానికి సందర్శించి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 15,500 నగదును అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో కుడ్మెత సుధాకర్ మాట్లాడుతూ కొట్నక జలపత్‌రావ్‌కు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో పూర్తిగా ఇల్లు కాలిపోయి భారీగా నష్టపోగా ఆయనకు తమ వంతు సాయం అందించినట్లు ఆయన తెలిపారు. ఎంఈవో తోపాటు మండల ఉపాధ్యాయులు పుర్క తుల్సిరాం,కొత్తురి ఆంధ్రయ్య, అనక దేవేందర్,ఉర్వెత మోహన్,అడ జంగు,ఆశ్విన్‌కుమార్, ఆత్రం హన్మంత్‌రావ్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

రెబ్బెన, డిసెంబర్ 23: హైదరాబాద్ బాలానగర్‌లోని హెచ్ ఏఎల్ సేడియంలో ఈ నెల 23 నుంచి 25వరకు జరిగే రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు రెబ్బెన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ఎంపికైన్నట్లు పీఈటీ గాంధార్ల స్వరూప తెలిపారు. గోలేటిటౌన్‌షిప్‌లోని సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 19న జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ పురుషులు, మహిళల జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో రెబ్బెన గురుకుల కళాశాల విద్యార్థినులు అస్మిత, నవ్యలు ఎంపిక కాగా వారిని ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రజిత, పీడీ రజిత, పీఈటీ స్వరూప, హౌజ్ మాస్టర్ మంజుల, శ్రీలతలు అభినందనలు తెలిపారు.

- **బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపిక**

హైదరాబాద్ హెచ్ఏఎల్‌లో ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు జరిగే 69వ అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పురుషులు, మహిళల జట్లను ఎంపిక చేసినట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.నారాయణరెడ్డి తెలిపారు. పురుషుల జట్టులో శ్రవణ్, తిరుపతి, సిద్ధార్థరాజ్, పవన్, తరుణ్, నరేశ్, సూర్య, శ్రీకాంత్, సాయిచరణ్, స్టాండ్ బైగా దీలిప్, దేవరాజ్ ఎంపిక కాగా కోచ్‌గా రామకృష్ణ వ్యవహరిస్తారని తెలిపారు. మహిళల జట్టులో స్వప్న, అంజలి, శ్రీవిద్య, శ్రావణి, విష్ణు, శ్రీ స్ఫూర్తికారుణ్య, ప్రజ్వలశ్రీ, అస్మిత, నవ్య, లక్ష్మిలు ఎంపిక కాగా కోచ్‌గా మారిన శృతి వ్యవహరిస్తారని తెలిపారు.

రెబ్బెనలో ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

ప్రమాదంలో ధ్వంసమైన బైకు

పెంచికల్‌పేట్, డిసెంబర్23 : మండలంలోని మోట్లగూడ గ్రామ సమీపంలో శనివారం ద్విచక్ర వాహనాన్ని (4499)ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ప్రయాణికులు తెలిపిన ప్రకారం.. కాగజ్‌నగర్ నుంచి పెంచికల్‌పేట్ వస్తున్న ఆర్టీసీ బస్సు మోట్లగూడ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా బస్సు ముందు భాగం అద్దాలు ధ్వంసమయ్యాయి. ద్విచక్ర వాహనం రోడ్ కింద పడిపోయి మందు భాగం డామ్ పగిలిపోయింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడు స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిపారు.

వృద్ధుడి మృతి..

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 23: ద్విచక్రవాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని ఎల్లారం గ్రామానికి చెందిన శంకర్ (60) మేకల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే శనివారం మేకలను కాస్తు ఆసిఫాబాద్ లోని ఆదిలాబాద్ ఎక్స్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిని దాటుతున్న క్ర మంలో ఆసిఫాబాద్ వైపు వస్తున్న ద్విచక్ర వాహనం శంకర్‌ను ఢీ కొట్టడంతో తీవ్ర గాయలైన శంకర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలవ్వడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థికి గాయాలు

దహెగాం, డిసెంబర్ 23 : మండల కేంద్రంలోని సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో చదవుతున్న లగ్గాం గ్రామానికి చెందిన మూడో తరగతి విద్యార్థి దాగామ సాత్విక్ జారి పడడంతో గా యాలయ్యాయి. విద్యార్థి తండ్రి రాజేశ్ తెలిపిన ప్రకారం.. రోజులాగానే శుక్రవారం కూడా పాఠశాలకు పంపిచామన్నారు. పాఠశాలలో ఆడుకుంటున్న క్రమంలో జారి పడడంతో కుడి చేయికి బలమైన గాయమైందని ఈవిషయాన్ని పాఠశాల యాజమాన్యం తనకు సమాచారం అందించడంతో వెంటనే పాఠశాలకు వెళ్లి తన కుమారున్ని కాగజ్‌నగర్‌కు తరలించి ఆసుపత్రిలో ఎక్స్‌రే తీయించగా చేతి ఎముక విరిగినట్లు వైద్యులు తెలిపారన్నారు.మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించి వైద్యం అందిస్తున్నట్లు విద్యార్థి తండ్రి పేర్కొన్నారు.

పత్తి కొనుగోళ్లు నిలిపివేత

జైనూర్ డిసెంబర్ 23 : మండలంలో సీసీఐ ఆధ్వర్యంలో రెండు రోజులు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నామని వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇర్ఫాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం, సోమవారం రెండు రోజులు క్రిస్మస్ సందర్భంగా పత్తి కొనుగోలు చేయడం లేదని రైతులు కూడా ఈ రెండు రోజులు పత్తిని సీసీఐ కేంద్రానికి తీసుకురావద్దని ఆయన కోరారు.

ఘనంగా యువజనోత్సవాలు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 23: జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు ఆదివాసీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. స్వామి వివేకానంద ఆదర్శప్రాయుడని వివేకానంద జయంతి సందర్భంగా యువజన దినోత్సవం నిర్వహించడం అభినందనియమన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలను యువత సద్వినియోగించుకొని, అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ యాదవ్, గిరిజన సంక్షేమశాఖ అధికారి రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్సీ ఎంవో ఉద్ధవ్, ఏటీడీవో క్షేత్రయ్య, జీసీడీవో శకుంతల, జిల్లా క్రీడల అధికారి బండ మీనా రెడ్డి, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ మూర్తి, డ్యాన్స్ మాస్టర్ నరేందర్, క్రీడా పాఠశాల శిక్షకులు విద్యాసాగర్, తిరుమల్, అరవింద్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

వాంకిడి: ధ్యాన కేంద్రం వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎంపీపీ ముండే విమలాబాయి

వాంకిడి,డిసెంబర్ 23: ప్రతి ఒక్కరూ ఆధ్యా త్మికతను అలవర్చుకొని పూలాజీ బాబా మార్గంలో నడవాలని స్థానిక ఎంపీపీ ముండే విమలాబాయి సూచించారు. శనివారం మండ లంలోని కోమటిగూడలో నిర్వహిం చిన పూలాజీ బాబా ధ్యాన కేంద్రం 16వ వార్షికోత్సవానికి ఆమె హాజరై మాట్లాడారు. బాబా చూపిన మార్గం లో ప్రతి ఒక్కరూ పయణిస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి రోజూ ధ్యానం చేస్తే మనస్సు అదుపులో ఉం టుందని, ధ్యానంతో జీవితంలో మంచి పురోగతి సాధించవచ్చని చెప్పారు. కార్య క్రమంలో సర్పంచ్ మంగళ,ఉప సర్పంచ్ పురుషోత్తం, తిరుపతి,నానాజీ,శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి వేడుకలు

చింతలమానేపల్లి: కర్జవెల్లి ఓంకార ఆశ్రమంలో గీత హోమంలో పాల్గొన్న భక్తులు

చింతలమానేపల్లి , డిసెంబర్ 23 : మండలంలోని కర్జవెల్లిలోని ఓంకార ఆశ్రమంలో గీతా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా పూజ, లలిత సహస్రనామ పారాయణం, గీతాయజ్ఞం నిర్వహించారు. శ్రీ విష్ణు దేవానంద గిరిస్వామి, శ్రీ నారాయణ నందగిరి స్వామి, శ్రీ సదాశివ నందగిరి స్వామి, శ్రీ అభేదా నందగిరి స్వామి, శ్రీ జగదీశ్వరానందగిరి స్వాములు భక్తులకు సత్సంగాలు బోధించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ డుబ్బుల నాన య్య, సర్పంచ్ చౌదరి నానయ్య, వివిధ గ్రామాల భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

రైతు అభివృద్ధితోనే దేశం పురోగతి

కెరమెరి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పెందోర్ మోతీరాం

కెరమెరి, డిసెంబర్ 23 : రైతులు అన్ని విధాలా అభివృద్ధి చెందిన్నప్పుడే దేశ పురోభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ పెందోర్ మోతీరాం, వైస్ ఎంపీపీ సయ్యద్ అబూల్ కలాం పేర్కొన్నారు. శనివారం మండలంలోని ధనోర రైతు వేదికలో ప్రపంచ రైతు దినోత్స వం సందర్భంగా వయోవద్ధులైన రైతులను శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాతలు ప్రగతిబాటలో నడిచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాటుపడాలన్నారు. రైతులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తూ అండగా నిలిచిన్నప్పుడే లక్ష్యం నెరవేరుతోందని తెలిపారు. రైతులు భూపరీక్షలు నిర్వహిస్తూ వ్యవసాయాధికారులు సూచించే పంటలు వేసేలా కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. ప్రతిసారి ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానం అమలు చేయాలని, ముఖ్యంగా సాగునీటి సౌకర్యం ఉన్న రైతులు ఆయిల్ పామ్ తో పాటు పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. సాధ్యమైనం తవరకు వాణిజ్య పంటలకు బదులుగా ఆహారధాన్యాల పంటలు, ముఖ్యంగా చిరుధాన్యల పంట లు పండించేలా చూడాలన్నారు. ఆదర్శ రైతు కేంద్రే బాలాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు కుమ్రం నాణేశ్వర్, ధనోర సర్పం చ్ మడవి చిలుక, ఉపసర్పంచ్ సయ్యద్ రిజ్వాన్, నాయకులు కుర్సేంగా దందురావ్, ఆత్రం కుసుంరావ్, అనక దేవ్‌రావ్, మడవి కేశవ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్ : క్లాత్ బ్యాగ్స్‌ను పంపిణీ చేస్తున ఇన్‌చార్జి డీఈవో ఉదయ్ బాబు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 23 : కాలుష్య నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఇన్‌చార్జి డీఈవో ఉదయ్ బాబు అన్నారు. శనివారం జాతీయ హరిత దళం, కాలుష్యం మండలి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో క్లాత్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ లాంటి రోగాలు వస్తాయని పేర్కొన్నారు . ప్రతి వ్యక్త